హైదరాబాద్ నోట్ బుక్ —తిరుమల రామచంద్ర

అన్నమో రామచంద్రా!

రాష్ట్ర రాజస్వ శాఖా మంత్రి శ్రీ పి నరసారెడ్డి అక్టోబరు 11న పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ముచ్చటిస్తూ రాష్ట్రంలో అనమగ్ర వర్షాల వల్ల అకాల వర్షాలవల్ల వచ్చే ఖరీఫ్ పంటల పరిస్థితి సంతృప్తికరంగా ఉండదని అనడం మధ్య తరగతి వారికి ముఖ్యంగా ఆ క్రింది వారికి భయం కలిగించింది రెండేళ్లనాటి పంటంతన్నా ఖరీఫ్ పంట ఉండకపోవచ్చునని ఆయన అని మరింత భయం కలిగించారు సామాన్యజనుడు ఇప్పుడే నడుం విరిగి ఉన్నాడు పులిమీద పుట్రలాగ వచ్చే పంట కూడా సరిగా లేకపోతే సైసాకు గింజ ప్రకారం రూపాయకు వంద గింజలు కొనవలసి వస్తుందేమోనని గాభరాపడుతున్నాడు జనానికి విశ్వాసం కలిగించడం ప్రభుత్వం కర్తవ్యం

రంగనాధానంద్ జీ హితవు

నగర రామకృష్ణ మఠాధీశ్వరులు శ్రీ రంగనాధానంద్‌జీ అక్టోబరు 12న పర్సే హోటలులో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ యువకులు స్వాతంత్ర్యం విలువను గ్రహించాలనడం అందరూ ఆదరించదగిన హితవు స్వాతంత్ర్యాత్పూర్వం జన్మించి వాచకుడుగా జీవిక ప్రారంభించి రామకృష్ణను గ్రహంతో పరతత్త్వవేత్తయై మహా వక్త అయి నగర రామకృష్ణ మఠ నిర్వాహకుడై స్వదేశ విదేశాలలో కోటానుకోటి యువకులను చూచిన రంగనాధానంద్ జీకాక మరెవరు యువకులకు పౌర ధర్మ నీతిని బోధించేవారు? కేవలం విద్యావిషయక శారీరక మానసిక వ్యక్తిత ఆధ్యాత్మిక అభివృద్ధి లేనిదీ వ్యర్థమనే ఆయన అనడం బాధ్యత లేని స్వాతంత్ర్యం అపాయకరం పౌర ధర్మ నీతి అంటే పరస్పర ప్రేమ కలిసి కట్టుగా మంచి పనులు చేయటం అన్నమాట ఇవే స్వాతంత్ర్యానికి మకుటప్రాయాలు అని హెచ్చరించడం భావి బాధ్యతలకు తయారవుతున్న యువకులు గుర్తించాలి

పోయేటప్పుడు వెంట రావుగా!

పాపం! కస్టమ్స్ అధికారులు అక్టోబరు 10వ తేదీన సికిందరాబాద్‌లోని ఒక నగర వ్యాపారి దుకాణంలో ఖాతాకెక్కక భూమిలో పెద్ద గొట్టంలాగ తవ్విన నేలమాళిగలో దాచిన 33 కిలోల బంగారం నగలూ మొత్తం 15 లక్షల విలువ చేసేవి పట్టుకున్నారు ఈ పెద్ద పెద్ద వ్యాపారస్తులు ఎన్నో పుణ్యకార్యాలు చేస్తుంటారు 'పోయేటప్పుడు వెంట రాదుగా పుచ్చిన వక్కయినన్' అని వేదాంతం వల్లిస్తుంటారు ఇలాంటి పనులు ఎందుకు చేస్తారో! పాపం ఈ సేరుకు పోయేటప్పుడుగాదు, ఇప్పుడే బంగారం ముద్దలు వెంట రాలేకపోయాయి

సంస్కృత దినోత్సవం

"భారతంలోని విశేషమేమిటంటే, ఒక సన్నివేశంలో కొన్ని సమస్యలను లేకెత్తించడం దానికి సమాధానము చెప్పడం భగవద్గీత సంగతి జగద్విదితం మరొక చిన్న ఉదాహరణ వనవాసంలో ఉన్న ధర్మరాజును చూడడానికి వస్తాడు బలరాముడు లోకంలో అన్యాయం చేసేవాళ్లు సుఖంగా ఉన్నారు న్యాయంగా ఉన్నవాళ్లు కష్టపడుతున్నారు ఏమిటీ వైపరీత్యం?" అని బలరాముడు ప్రశ్నిస్తే సాత్యకి యుద్ధం చేసి సాధించాలి మనం అంటాడు సాత్యకి కాని కృష్ణుడు— ధర్మరాజు ఒక నీతికి కట్టుబడినవాడు అలాంటివారు సమస్యలను ఎదుర్కొనక తప్పదు అలాటివారు కష్టాలు పడవలసి ఉంటుంది' — అని సమాధానమివ్వగా ధర్మరాజు "తన అభిప్రాయం ఒక్కరికైనా తెలిసిందిగదా అని సంతోషిస్తాడు—' అని ఉస్మానియా విశ్వవిద్యాలయ సంస్కృత శాఖ లెక్చరర్ కుమారి నళినీఫరాడ్కర్ అక్టోబర్ 13వ తేదీన సురభారతి సమితి సారస్వత పరిషత్తు హాలునందు నిర్వహించిన సంస్కృత దినోత్సవంలో ప్రసంగించి శ్రోతలకు ధర్మ జిజ్ఞాస కలిగించారు కుమారి ఫరాడ్కర్ సంస్కృతాంధ్ర మహారాష్ట్రాంగ్లాలలో వక్త, సంస్కృత మహారాష్ట్ర కవయిత్రి 'చెప్పడానికి ఒక కొత్త విషయం ఉండాలి దానిని సక్రమంగా చెప్పాలి అనపేక్షితం వద్దు" అన్న మూడు సూత్రాలపై నడిచే ఈమె ప్రసంగం, ప్రతిసారి ఒక కొత్త విషయాన్ని ఎంత కావాలో అంతే చెబుతుంది ఈ ఉత్సవంలో ప్రధానాతిథి అయిన న్యాయమూర్తి గొల్లపూడి వెంకటరామశాస్త్రి, శ్రీ ఆకెళ్ల రామం, అధ్యక్షుడు న్యాయమూర్తి శ్రీ అల్లాడి కుప్పుస్వామి, సమితి కార్యదర్శులు డాక్టర్ పుల్లెల శ్రీరామచంద్రుడు, శ్రీ శాస్త్ర సంస్కృత భాషాధ్యయనావశ్యకత గురించి నొక్కి చెప్పారు కాని ఎవరేమి చెప్పినా, సంస్కృతాన్ని నిర్బంధ పఠనీయం చేస్తే తప్ప, అది ఒక వర్గం వారి భాష అనే అపోహ పోతే తప్ప మన రాష్ట్రంలో సంస్కృత భాష వ్యాపించదని పలువురు విద్యావేత్తల అభిప్రాయం

బాబూ బస్సులేదా?

'బస్సులు రావా బాబూ! ఆగిపోయాయా? గంటయినా రాదే? వచ్చినా ఆగవేమండి? నాలుగు బస్సులు పోయాయి ఆగకుండా"— ఇవి ప్రతిదినం, ప్రతి చోట వీధులలో వినబడే వాక్కులు ఉదాహరణకు యూనివర్శిటీ బస్సులు ఇవి యూనివర్శిటీ నుండి బయలుదేరితే ఎక్కడ ఆగుతాయో ఎమో! మధ్యన దారిలో ఇంజనీరింగు కళాశాల విద్యానగర్ శంకర్‌మట్ స్టాపుల వద్ద తండోపతండా

(42 వ పేజీ చూడండి)

తొందరపాటు

ద్విభాష్యం రాజేశ్వరరావు

చతుర్దశి వెళ్లిపోయింది!

పౌర్ణమి వచ్చేసింది!!

అన్నపూర్ణమ్మగారి గుండెల్లో రాయి పడింది!!

అసలే ఈకాలం ఆడపిల్లలు ఆకతాయిల్లలు! అందునా, కమల కాలేజీలో చదువుతోంది పైగా ఇంటికొచ్చే ఆ శ్రీనివాసమూర్తితో పకపకలు! శ్రీనివాసమూర్తి పైకి బాగానే నెమ్మదిగా కనుపిస్తాడు కాని ఏమో, ఏ పుట్టలో ఏముందో ఎవరికి తెలుసు?! మనసు మంచిదే కావచ్చు, కాని వయసు మాటేమిటి?! ఆ మూడుముళ్లూ పడేవరకూ ఆడపిల్లల్ని సాకటం కష్టమే ఈ రోజుల్లో!

పున్నమి ముందు దశమినాడు తెల్లవారే సరికల్లా తంగున బయట కూర్చొనేది కమల పెద్దమనిషయిన ఈ ఆరేళ్ళనుండీ అసలు, కమలకి ఎగింపే లేదు నెల తిరిగే సరికల్లా సరిగ్గా బయట కూర్చోవలసిందే! దశమినాడు "అమ్మా! చాపా చెంబూ ఇలా పెరట్లో తగలెయ్!" అని అరిచే కమల ఈసారి నోరు విప్పకుండా ఇంట్లో తిరుగుతోంది పోనీ ఒకటి రెండు దినాలు ఎగించిదనుకుందామనుకున్నా — అప్పుడే అయిదు రోజులు గడిచిపోయాయి, మరి!!

అన్నపూర్ణమ్మగారి గుండెలనిండా దిగులు పేరుకొంది!

కమలమీద అనుమానం నిమిషం నిమిషానికీ అధికం కాసాగింది! కొంపదీసి కమల కాలు జారలేదు కద!

నెల తప్పలేదు కద?!

అసలే పదిమంది వుంటున్న కొంప! వంద మంది తిరుగుతున్న ఇల్లు! పైగా కమల ఈమధ్య శ్రీనివాసుతో బాగా చనువుగా తిరుగుతోంది ఏ నిమిషంలో ఏం జరిగిందో?

పోనీ, కమలని నిలదీసి అడుగుదామంటే, మీద విరుచుకు పడుతుందేమోనని భయం!

అదీకాక, నాల్గు దినాలుగా కాలేజి వార్షికోత్సవాలని ఒక్క నిమిషం కూడా ఇంటిపట్టున వుండకుండా తిరుగుతోంది సాయంకాలం కాలేజీనుండి వచ్చిన వెంటనే బట్టలు మార్చుకొని ముస్తాబై వెళ్ళిపోయి మళ్ళీ ఏ రాత్రి పదకొండు గంటలకో తిరిగి వస్తోంది

'ఏడుకొండలవాడా! నా కూతురి బతుకు బండలు కాకుండా చూడు!' అంటూ మనసులోనే దేవుడికి మొక్కుకుంది

* * *

బయట పున్నమి వెన్నెల పిండారబోసినట్లుంది



"ఏమండీ, నాకేదో భయంగా వుందండీ!" అంది అన్నపూర్ణమ్మగారు తమలపాకుల ఈనెలు తీసి చిలకల్గా చుట్టి భర్తకు అందిస్తూ

"నీ కన్నీ అనుమానాలే! అది నా కూతురే! అలాటి పని ఎన్నడూ చేయదు నువ్వు అనవసరంగా కంగారుపడి గోల చెయ్యకు!" అన్నారు విశ్వనాథంగారు తమలపాకుల చిలకలు అందుకుంటూ

"అది కాదండీ! ఆ జడ్జీగారబ్బాయి శ్రీనివాసమూర్తి ఈమధ్య అమ్మాయితో చాలాచనువుగా తిరుగుతున్నాడండీ!"

"ఆ అబ్బాయి అలాటి వాడు కాడే! చాలా మంచి వాడు! అయినా, నీతమ్ముణ్ణి ఇంట్లో పెట్టుకొని ఊళ్ళో వాళ్ళ నెందుకు ఆడిపోసు కోటం?" అన్నారు చిరాగ్గా

"ఇదీ మరీ బాగుంది నా తమ్ముడు అలాటి వాడు కాదు" అంటూ మూతి ముడుచుకుంది అన్నపూర్ణమ్మగారు ఆ మాట అన్నదే కానీ, ఒక మూలగా ఆ అనుమానం కూడా లేకపోలేదు అయినా, కమలకు అత డంటే అసలు పడదు కనీసం దగ్గరకుకూడా రానివ్వదు అందువలన తమ్ముణ్ణి మాత్రం అనుమానించటం ఎలా? "నేను ఇప్పుడే వస్తాను వుండండి!" అంటూ ఏదోనిశ్చయానికి వచ్చినదానికి మల్లే గదిలోంచి బయటకు వచ్చింది

వసారాకు అవతలివైపు రెండు గదుల్లోనూ పెద్దకొడుకూ, రెండో కొడుకూ వుంటున్నారు తలుపులు వేసివున్నా దీపాల వెలుగు తలుపు సందుల్లోంచి బయటకు వస్తోంది ఇంకా వాళ్ళు నిద్ర పోలేదు కాబోలు అనుకుంది పెద్ద కూతురు సువర్ణ వంటిల్లు సవరిస్తోంది ఆమె భర్త ప్రసాద్ గది తలుపులు తెరచుకొని కుర్చీ తలుపుకు అడ్డంగా వేసుకొని ఏదో పుస్తకం చదువుకొంటున్నాడు ఆ ప్రక్క గదిలో రెండో కూతురు అపర్ణ, ఆమె భర్త చంద్రం వుంటున్నారు ఆ గదిలో లైట్లు ఆరిపోయే వున్నాయి వరండా దాటి వెనుక మండువాలోంచి మేడమెట్లు ఎక్కింది మేడమీది గదిలో తన తమ్ముడు భద్రం వుంటున్నాడు

నాలుగు నెలల క్రితమే భద్రానికి ఈ వూళ్ళో సూపరువైజరు వుద్యోగం వచ్చింది మేడమీది గదిలో వాణ్ణి వుండమని తనే బలవంతం చేసింది, అందరూ కలిసి వుండొచ్చు కదా అని!

"ఏం అక్కా! ఇలావచ్చేవ్?" అన్నాడు భద్రం మంచం మీద లేచి కూర్చొంటూ అలాటి సమయంలో అన్నపూర్ణమ్మ ఎప్పుడూ తన వద్దకు రాలేదు

"కుర్చీ ఇలా దగ్గరగా వేసుకో!" అన్నాడు భద్రం

అన్నపూర్ణమ్మగారు కుర్చీలో కూలబడి "నీతో ఒక విషయం చెప్పాలిరా!" అని కొంతసేపు మాట్లాడకుండా వుండిపోయారు

ఆవిడ వ్యవహారం చూడగానే ఏదో కొంప మునిగిందనుకున్నాడు

"చెప్పు!" అన్నాడు తాపీగా

"మన కమల కాలు జారిందేమోనని భయంగా వుందిరా!" అంటూ బావురుమంది భర్త దగ్గర దాచుకున్నా తమ్ముడి దగ్గర కొచ్చేసరికి మరి దుఃఖం ఆగలేదు

"ఛ! ఊరుకో అక్కా!" అంటూ అన్నపూర్ణమ్మగార్ని సముదాయించేడు

భద్రానికి ఈవార్త కొండంత సంబరాన్ని కల్గించింది

అన్నపూర్ణమ్మగారి పెద్దల్లుడు ప్రసాద్‌కూ అతనికీ పడదు! ఈ అదను ఉపయోగించుకొని ప్రసాద్ మీద కసి తీర్చుకోవాలనుకున్నాడు

"మీ పెద్దల్లుడి చూపులు నాకు నచ్చవనుకో! కమల వెళ్తూంటే తినేసేటట్లు చూస్తాడు ఇంతకు ముందే నేను నీతో చెపుదామనుకున్నాను అయినా నాకెందుకులే 'కమల్ని నేను చేసుకోవాలా ఏమిటి?' అని ఊరుకున్నాను" అంటూ మనసులోని విషాన్ని బయటకు వెళ్ళగక్కేడు

'కమల తనను తిరస్కరిస్తోంది తనకు చేసుకోవాలనివున్నా తనను తృణప్రాయంగా తీసి పారేస్తోంది ఈ అదను ఉపయోగించుకుంటే కమలనుకూడా ఒక ఆట ఆడించవచ్చు' అనుకున్నాడు భద్రం

అన్నపూర్ణమ్మ గారు కళ్ళొత్తు కుంటూ

"ఒరేయ్! కొంపదీసి నువ్వుగాని"

తరువాత ఆమె గొంతు పెగల్లేదు

"అక్కా—" కోపంగా అరిచేడు భద్రం

అన్నపూర్ణమ్మగారు మాట్లాడకుండా తన గదిలోకి వచ్చేశారు

భద్రం భళ్లున తలుపులు వేసుకున్న చప్పుడు ఆమె మెట్లు దిగుతూంటే విన్పించింది

* * *

బయట పున్నమి వెన్నెల ఎండాకాస్తోంది!

"ఈ సంగతి తెలిసిందా?" అంది పద్మ ఆవులిస్తూ

పద్మ అన్నపూర్ణమ్మగారి పెద్ద కోడలు! ఆమె భర్త ప్రకాశం 'తెలుసు'లనలేదు "నువ్వు చెప్పకుండా నాకెలా తెలుస్తుంది?" అన్నాడు

"ఆహా! అక్కడికి అన్నీ నేను చెప్తేనే మీకు తెలుస్తున్నాయి కాబోలు" అంటూ మూతి విరుచుకొంది

"అబ్బ! విసుగెత్తించకు! నీకు చెప్పాలని ఉంటే చెప్పు! లేకపోతే నోరు మూసుకొని పడుక్కో!" అన్నాడు ప్రకాశం చిరాగ్గా

ప్రకాశం పన్నెండు సంవత్సరాలుగా పోస్టలు డిపార్టుమెంటులో గుమాస్తాగిరీ చేస్తున్నాడు ఇంకో ఎన్మిదేళ్ల తరువాత రోడ్డుమీద నిలదీసి "ఏమోయ్! ప్రకాశం! ఏంచేస్తున్నావిప్పుడు?" అని ఎవరయినా అడిగితే "పోస్టలు డిపార్టుమెంటులో ఇరవైనాలుగేళ్లగా గుమస్తాగా పనిచేస్తున్నాను" అని సమాధానం చెప్తాడు పెళ్ళాం సాధింపుల కంటె ఆఫీసులో టెలిగ్రాఫ్ శబ్దాలే అతనికి శ్రవణానందకరంగా వుంటాయి భర్త చిరాకు చూసి పద్మ నోరు మూసుకొని పడుక్కుంది కాని అది రెండు నిమిషాలు మాత్రమే! తరువాత కసిగా

తొందరపాటు

"మీచెల్లెలు కమల ఏమీతెలీని పసిపాప అనుకుంటున్నారు కాబోలు, అది నెలతప్పింది" అంది

ప్రకాశం తుళ్ళి పడ్డాడు! అతనికి కమలంటే ప్రాణం!

"ఏమిటే కూస్తున్నావ్? ఇలాటి మాటలు మళ్ళీ పేలావంటే చంపేస్తాను! అంటూ పద్మ దవడ మీద ఒక్కటి అంటించేడు

తరువాత మంచంమీది దుప్పటి ఊడలాగి పిల్లల ప్రక్కన నేలమీద పరుచుకొని పడుక్కున్నాడు

పద్మ చెంప తడుముకొంటూ మూలుగుతూ పడుక్కుంది

"నన్నంటే చెంపమీద కొట్టి నోరు మూయించేరు, కాని రేపు లోకుల నోళ్లు ఎలా మూయిస్తారో చూస్తాను!" అంటూ గొణిగింది!

* * *

బయట పున్నమి వెన్నెల ఎండాకాస్తోంది!

"సువర్ణా! మీ చెల్లెలు ఈమధ్య ఇంటి పట్టున వుండకుండా తెగ తిరుగుతోందేమిటి?" అన్నాడు ప్రసాద్ భార్యను తన వైపుకు లాక్కుంటూ సువర్ణ కమల పెద్దక్కయ్య!

"మీకు ఎప్పుడూ దాన్ని గురించిన ఆలోచనలే!" అంది ఈసడింపుగా ప్రసాద్ కమలవైపు గుచ్చినట్లు చూడటం, పరిహాసాలాడటం ఆమెకు నచ్చదు

"బాగుంది! నా అందాల మరదల్ని గురించిన ఆలోచనలు నాకు కాకపోతే ఊళ్లో వాళ్లకు వుంటాయా? అలా వుంటే ప్రమాదం ముంచుకొచ్చిందన్న మాటే!" అన్నాడు

"ఇప్పుడయితే మాత్రం ఆగిందేమిటి? దశమినాడు బయట కూర్చోవలసిన పిల్ల ఇంకా ఇంటి మధ్యలో తిరుగుతోంది నాకేమో అనుమానంగానే వుంది, అది నెల తప్పిందేమోనని! అమ్మతో అంటే ఏమంటుందో అని ఊరుకున్నాను!" అంది సువర్ణ

"ఏమిటి? నెల తప్పిందా? క్రితం నెలంతా నేను కేంపులోనే వున్నానుకదా, అదెలా జరిగింది?" అన్నాడు నవ్వుతూ

"ఊరుకోండి, మీ పరిహాసాలూ మీరూను! మీరంతటివారే!" అంటూ భర్తకు దగ్గరగా జరిగింది

"నేను అన్నానని కాదుగాని, మా తమ్ముడు —అదే, మీ అపర్ణ మొగుడు— గ్రంథం నడిపిస్తున్నాడేమోనని నా అనుమానం మొన్నొకసారి కమల, చంద్రం పకపక లాడుకొంటూ వుంటే నా కళ్లతో నేను చూశాను నాకెందుకని నోరు మూసుకొని ఊరుకున్నాను అయినా ఇరవైయేళ్లు నెత్తికొస్తున్నాయి ఎవడికో ముడిపెట్టక వదిలేస్తే ఏం చేస్తుంది, మరి? ఒక్కరోజు నేను కేంపుకు వెళ్తే నువ్వు—" మిగిలిన మాటలు బయటకు రాకుండా ప్రసాద్ పెదాలు మూసేసింది సువర్ణ

* * *

బయట పున్నమి వెన్నెల ఎండాకాస్తోంది!

తలుపుతట్టిన శబ్దమయితే అపర్ణ తలుపు తీసింది

ఎదురుగా భర్త చంద్రం! అతని ఆకారం చూడగానే మళ్లీ తాగి వచ్చేడని పోల్చుకుంది!

తూలుతూ భార్యను తప్పించుకొని లోపలికి మంచందగ్గరకు నడిచేడు అపర్ణ కంట్లో నీళ్లు తిరిగేయి

"ఎక్కువ తాగలేదులే! దగ్గరకు రా!" అన్నాడు చంద్రం మంచంమీద వాలుతూ

"అమ్మో వాళ్లెవ్వరూ చూడలేదుకద!" అంది అపర్ణ ఏడుపు గొంతుతో

"చూస్తే నాకేం భయమా?"

"అవునులెండి, మీకు భయమయితే ఈ పని ఎందుకు చేస్తారు? ఇంతమంది వుంటున్న కొంపలో మీరు త్రాగివస్తే మన గౌరవం ఏంకావాలి? ఇప్పటికే అక్కయ్యకూ, బావకూ మీ సంగతి తెల్సిపోయింది రేపు అమ్మకూ, నాన్నకూ కూడా తెలిస్తే అయిపోయినట్టే!" అంది

"మీ అక్కకూ, బావకే కాదు, కమలకు కూడా ఈ సంగతి తెల్సిపోయింది ఇప్పుడు నేను ఇంటికి వస్తూంటే దారిలో కమల, ఆ శ్రీనివాసుగాడు కనుపించేరు రిక్షా కోసం చూస్తున్నారు కమలని నా రిక్షాలో ఎక్కమన్నాను 'నువ్వు తాగి వున్నావ్, నీతోరాను' అంటూ వుండి పోయింది నేను తాగలేదని చెప్పినా విన్లేదు! దీన్నిబట్టి కమలకూ తెలిసిపోయినట్టే కదా! ఇక మీ అమ్మకూ, నాన్నకూ నే నిప్పుడే వెళ్లి చెప్పి వస్తాను" అంటూ లేవబోయేడు చంద్రం



చాల్లెండి, మిరేం చెప్పనక్కరలేదు! అప్రదిష్ట కూడాను! అయినా కమలకు ఇంత రాత్రి వరకూ తిరుగుళ్లేమిటండీ! అమ్మా, నాన్నా దాన్ని మరీ నెత్తికెక్కించుకుంటున్నారు అన్నయ్యలకు కూడా అదంటే గారం! అందుకే మరీ బరి తెగించి తిరుగుతోంది'' అంటూ భర్తకు దగ్గరగా కూర్చొని'' వారం దినాల క్రితం బయట కూర్చోవలసిన ఎల్లి నట్టింట్లో తాడిచెట్టులా తిరుగుతోంది నాకు అనుమానం

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేచనముతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!
B 2141 TEL

తొందరపాటు

గానే వుంది'' అంది రహస్యం చెపుతున్నట్టు

'అంతపనీ అయిందీ! ఇంకేం ఆ శ్రీనివాసుగాడే మంత్రం వేసి వుంటాడు రెండు నెలల క్రితం, ఏదో మరదలు కదా అని ఒకసారి చెయ్యి పట్టుకున్నాను చెంపమీద కొట్టింది అప్పటి నుండీ మరి దగ్గరకు వెళ్లలేదంటే నమ్ము నేను తాగుతాను కాని ఇంక చెడ్డ అలవాట్లు ఏవీ లేవని నీకు తెలుసుగా! అయినా నీలాటి అందాల బొమ్మ వుండగా నాకు మట్టి బొమ్మలతో పనేమిటి?' అంటూ అపర్ణను దగ్గరగా తీసుకున్నాడు

''మరి మట్టిబొమ్మను చెయ్యిఎందుకు పట్టుకున్నారు?' అని అపర్ణ అడగలేదు అప్పటికే, అడగగల్గిన స్థితి దాటిపోయింది

* * *

బయట ~~పున్నమి వెన్నెల పిండారబోసినట్లుంది!~~

'ఏమండీ! నేను చెప్పిన దాన్ని గురించి ఏమిటాలోచించేరు?'' అంది లక్ష్మి, భర్త కృష్ణమూర్తితో

లక్ష్మి అన్నపూర్ణమ్మగారి రెండో కోడలు!

''కమల అలాటి పిల్ల కాదు! కాని నువ్వు చెప్తుంటే నాకు భయంగానే వుంది రేపు మన గదికి ఎల్సి అడుగుదాం అనుమానం కలిగితే శ్రీనివాసును పిలిచి మూడు ముళ్లు వేయించటం తప్ప మార్గాంతరం లేదు! కమల తొందరపడే మనిషి కాదు''అన్నాడు

కృష్ణమూర్తికి ఈ విషయం ఆశ్చర్యంగానే వుంది

''నలుగురిలోనూ నవ్వులపాలయే' ముందుగానే కమలకు మూడు ముళ్లు వేయించేస్తే మంచిది'' అంది లక్ష్మికి కూడా కమల అలాటిపని చేసిందంటే నమ్మకంలేదు!

* * *

~~పున్నమి వెన్నెల పిండారబోసినట్లుంది!~~

కమల వీధిలో రిక్షా దిగింది వెనకనే సైకిలుమీద వచ్చేడు శ్రీనివాసు ''కమలా మరి నే వెళ్తాను రేపు సాయంకాలం వస్తాలే!'' అన్నాడు

'చాలా థేంక్స్ శ్రీనూ! నీకు చాలా శ్రమయిచ్చేను!'' అంది నవ్వుతూ

''అదేమిటి కమలా కొత్తగా మాట్లాడుతున్నావ్? అన్నట్టు చెప్పటం మరిచేను రేపు మీాకు బొటానికల్ టూరు వుందటగా! అది వాయిదా పడిందని మీా మేడమ్ నీకు చెప్పమన్నారు ఈ సందట్లో మరిచేపోయాను మళ్లీ నెలలో ఫిక్స్ చేస్తారుట!'' అన్నాడు

''మై గాడ్! మళ్లీ వాయిదా వేసేరూ! ఛా! అయినట్లే! ఈ వారం రోజుల్లోను ఇది మూడోసారి వాయిదా పడటం! సరేలే! నేవుంటా, మరి! గుడ్ నైట్!'' అంటూ లోనికి వెళ్లి పోయింది

''గుడ్ నైట్'' అంటూ శ్రీనివాసు సైకిలు ఎక్కేశాడు

* * *

తెల్లగా తెల్లవారింది!

అన్నపూర్ణమ్మగారు మధ్య నడవలో కుర్చొని చల్ల చిలుకుతున్నారు

విశ్వనాథంగారు పూజ గదిలో మంత్రాలు చదువుతున్నారు

పెద్ద కూతుళ్లిద్దరూ వంటింట్లో కాఫీ తతంగం చూస్తున్నారు

కోడళ్లు ఎల్లలకు నీళ్లు పోస్తున్నారు

భద్రం టూత్ బ్రష్ ఎట్టుకొని మేడ మెట్లు దిగుతున్నాడు

''అమ్మా! అమ్మోవ్!'' అంటూ అరిచింది కమల పెరట్లోంచి

''ఏం తల్లీ!'' అంటూ చేస్తున్న చల్ల కుండ దగ్గరనుండి లేచారు

''ఆ చాపా, చెంబూ ఇలా పెరట్లో తగలెయ్!'' అంది కమల

అన్నపూర్ణమ్మగారి గుండెల మీదనుండి టన్ను బరువు దింపేసినట్టయింది ఆనందంతో కళ్ల నీళ్ళు తిరిగేయి

''వస్తున్నా తల్లీ! అంటూ పెరట్లోకి వెళ్లేరు ఏం అల్లి! ఈ సారి వారం రోజులు ఎగించేసిందేమిటి? నేనేమో తల్లడిల్లి పోతున్నాను! రోజులు బాగులేవు కదా!' అన్నారు

కమల గట్టిగా నవ్వేసింది

''నువ్వు భలేదానివి అమ్మా! ఈ వారంలో మాకు 'బొటానికల్ టూరు వుంటుందని బయట వుండకుండా మందులు మింగుతున్నాను బయటవుంటే నన్ను నువ్వు ఇల్లు కదలనివ్వవు కదా! రాత్రి తెలిసింది టూరు కేన్సిలయిందట! అందుకని రాత్రి మందు వేసుకోవడం మానేశాను!'' అంది కళ్ళు చక్రాల్లా తిప్పుతూ

అన్నపూర్ణమ్మగారు ఆశ్చర్యంతో నోరు నొక్కుకున్నారు